## ముత్యాలమ్మ దేవాలయం వద్దకు కార్పొరేటర్ విజయారెడ్డి

**ఖైరతాబాద్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** దేవాలయం పై దాడిచేసిన సంఘటనలో సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయాన్ని ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి సందర్శించారు. స్థానికుల సమాచారం మేరకు ఆమె అక్కడకు వెళ్లి జరిగిన విషయమై స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. అమ్మవారి విగ్రహం ధ్వంసం చేయడం హేయమైన చర్యగా పేర్కొన్న విజయారెడ్డి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. దీంతో పోలీసులు విజయారెడ్డిని అక్కడినుండి తరలించారు.


ముత్యాలమ్మ దేవాలయం వద్ద స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ విజయారెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇన్చార్జి వి.నవీన్ యాదవ్




## పిచ్చుక గూళ్లు కాదు.. కరెంటు స్తంభాలు


ఎర్రగడ్డలో తుప్పుపట్టిపోయి శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలు


ఇళ్లకు అనుకుని పిచ్చుక గూడులా స్తంభానికి వేలాడుతున్న విద్యుత్ తీగలు

ఎర్రగడ్డ డివిజన్‌లోని ఆయా బస్తీల్లో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్నా యి. కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఇనుప విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు లేవు.. వాటిని మార్చకపోవ డంతో ప్రమాదకరంగా మారాయి. ఛత్రపతి శివాజీనగర్, బంజారానగర్, బి.శంకర్‌లాల్‌నగర్ లలో ఇళ్ల మధ్యనే పిచ్చుక గూళ్లలా తీగలు వేలాడుతున్నా, తుప్పుపట్టిపోయిన స్తంభాలతో ప్రజలు ప్రమాదాలబారినపడుతున్నా అధికారుల్లో మాత్రం చలనం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- ఎర్రగడ్డ,అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి)



వంగిపోయి ప్రమాదకరంగా మారిన స్తంభాలు

# నిధులున్నా పనులు చేయరే!

- ఈఎస్ఐ శ్మశానవాటికలో సౌకర్యాల లేమి
- ప్రతిపాదనలకే పరిమితమైన మోడ్రన్ వైకుంఠధామం
- అధికారుల వైఫల్యంతో ముందుకు సాగని పనులు


మోడ్రన్ వైకుంఠధామం నమూనా


నిరుపయోగంగా మారిన విద్యుత్ దహన వాటిక

**సనత్‌నగర్,అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన ఈఎస్ఐ శ్మశాన వాటిక అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. నిధులు అందుబాటులో ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. విద్యుత్ దహన వాటిక నిరుపయోగంగా మారింది. మోడ్రన్ వైకుంఠధామం కాగితాలకే పరిమితమైంది.

### రూ.2 కోట్లు మంజూరైనా..

కరోనా తర్వాత ఈఎస్ఐ సత్యహరిశ్చంద్ర శ్మశాన వాటికను మోడ్రన్ వైకుంఠధామంగా మార్చేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. ఎలక్ట్రిక్ దహన వాటికలు, అంత్యక్రియలకు హాజరయ్యే వారికి అవసరమైన సదుపాయాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకు అవసరమైన నమూనాను జీహెచ్ఎంసీ రూపొందించింది. స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెంటనే పనులను ప్రారంభించాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ పూర్తిచేసేందుకు రూ.5 కోట్ల నిధులు అవసరమని అంచనా వేసిన అధికారులు ఏడాదిన్నర లోపు పనులు పూర్తవుతాయని వెల్లడించారు. అయితే అప్పట్లోనే రూ.2 కోట్ల నిధులు సైతం మంజూరైనా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు.

### కరోనా సమయంలో ప్రాచుర్యంలోకి..

ఏడున్నర ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈఎస్ఐసీ శ్మశాన వాటికలో సమస్యలు చాలానే ఉన్నాయి. ఎన్నో ఏళ్ల క్రితం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన దహన వాటికలు తప్ప తర్వాతి కాలంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు. కొవిడ్ సమయంలో వివిధ ఆస్పత్రుల నుంచి మృతదేహాలను తీసుకువచ్చి దహనం చేయడంతో ఈ శ్మశానవాటిక పేరు ప్రాచుర్యంలోకి వచ్చింది. అప్పట్లో స్థలాభావంతో దహనవాటికల్లో కాకుండా కిందకూడా దహనాలు చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీంతో ఎమ్మెల్యే తలసాని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కానీ ఎలాంటి పనులూ చేయలేదు. ఇక్కడ సౌకర్యాలు సరిగా లేకపోవడంతో కొందరు జూబ్లీహిల్స్, పంజాగుట్ట శ్మశాన వాటికలకు వెళ్తున్నారు.

### నిరుపయోగంగా..

కాలుష్యరహితంగా దహన సంస్కారాలను నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఈఎస్ఐ శ్మశాన వాటికలో విద్యుత్ దహన వాటికను ఏర్పాటు చేశారు. 2012లో నిర్మించిన ఈ దహన వాటికలో అనాధ మృతదేహాలను, ఛాతీ, మానసిక చికిత్సాలయంలోని మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించేవారు. కానీ ప్రస్తుతం నిర్వహణలోపంతో ఇది నిరుపయోగంగా మారింది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఇక్కడ అభివృద్ధి పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆగమైన తెలంగాణను గాడిలో పెడుతున్న సీఎం

**పంజాగుట్ట, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి):** గత ప్రభుత్వం హయాంలో ఆగమైన తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి గాడిలో పెడుతున్నారని మాజీమంత్రి రవీంద్రా నాయక్ సోమవారం అన్నారు. గతంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న జి.కిషన్ రెడ్డి గత ప్రభుత్వంలో నగరంలో ఫోన్ ట్యాపింగ్ జరిగినా ఎందుకు స్పందించలేదని రవీంద్రా నాయక్ ప్రశ్నించారు. ఈ విషయంలో నిఘా సంస్థలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఇటీవల వచ్చిన వరదలకు రెండు వేల కోట్లు నష్టం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని సాయం అడిగితే కేవలం నాలుగు వందల చిల్లర కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని ఆరోపించారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక నిదులిస్తారనే ఆశతో పార్లమెంట్ ఎన్నికల్లో ఎనిమిది ఎంపీ సీట్లిస్తే మొండిచేయి చూపించిందని అన్నారు. బీజేపీ ఎంపీలందరూ ప్రధానిని కలిసి గత ప్రభుత్వం హయాంలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమై దివాలా తీసిన విషయం, కుంభకోణాల విషయంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అడగాలని రవీంద్రా నాయక్ ప్రశ్నించారు.


ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న బేగంపేట కాంగ్రెస్ నాయకులు విశాల్ సుధాం తదితరులు


బల్కంపేట మండపంలో అమ్మవారిని దర్శించుకుంటున్న బీజేపీ నాయకుడు వెల్లాల రాంమోహన్, యోగేష్ కుమార్


శ్రద్ధాంజలి ఘటిస్తున్న బీజేపీ యువ నాయకుడు మర్రి పురూరవరెడ్డి

## బీజేపీ నాయకుడికి పురూరవరెడ్డి పరామర్శ

**పద్మారావునగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** పద్మారావునగర్ బలరామ్ కాంపౌండ్‌లో నివాసం ఉండే బన్సీలాల్‌పేట్ బీజేపీ డివిజన్ నాయకులు విజయ్ కుమార్ తనయుడు డెనిసన్(25)కు సోమవారం తెల్లవారు జామున గుండె పోటు వచ్చింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బీజేపి యువ నాయకుడు మర్రి పురూరవరెడ్డి వారి నివాసానికి వెళ్లి డెనిసన్ మృత దేహంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించాడు. పరామర్శించిన వారిలో గుంటి సత్యనారాయణ, వికాస్, నరేష్ తదితరులు ఉన్నారు.

## మహిళ ఆత్మహత్య

- ఆర్థిక వివాదాల నేపథ్యంలో బలవన్మరణం
- మృతురాలిది యూసుఫ్‌గూడ
- భువనగిరి మండలంలో ఘటన
- గాంధీకి తరలిస్తుండగా మృతి


నాగారం మమత (ఫైల్)

**భువనగిరిరూరల్, అక్టోబరు 14:** ఆర్థిక వివాదాల నేపథ్యంలో ఓ మహిళ బలవన్మరణానికి పాల్పడింది. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నమాత్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జిట్టోళ్లబావి గూడెంలో ఈ సంఘటన జరిగింది. భువనగిరి రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడకు చెందిన నాగారం మమత (27) భర్తతో వివాదాల నేపథ్యంలో కొన్ని రోజులుగా తల్లి వద్దే ఉంటోంది. మమతకు కుమారుడు (6) ఉండగా, భర్తతో న్యాయ పోరాటం చేస్తున్నట్లు సమాచారం. జిట్టోళ్లబావిగూడేనికి చెందిన సాయికుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు ల్యాబ్ పనిచేస్తూ యూసఫ్‌గూడలో ఉండేవాడు. పరిచయ మైన మమత వద్ద కొంత మొత్తం నగదు తీసుకున్నాడు. ఆ డబ్బు తిరిగి ఇవ్వాలని అడిగేందుకు మమత ఆదివారం జిట్టోళ్లబావిగూడేనికి వచ్చింది. డబ్బులు ఇవ్వడానికి కొంత సమయం పడుతుందని సాయికుమార్ రెడ్డి తేల్చిచెప్పటంతో ఆమె గ్రామ శివారుకు వెళ్లి పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకుంది. గమనించిన సాయికుమార్‌రెడ్డి వెంటనే చికిత్స నిమిత్తం భువనగిరిలోని జిల్లా కేంద్ర ఆసుపత్రికి, అక్కడి నుంచి సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తల్లి నాగారం రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. గాంధీ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి మంగళవారం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రాపిడో బైక్ ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** రాపిడో బైక్ ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు బైక్‌పై ప్రయాణిస్తున్న మహిళకు గాయాలయ్యాయి. ఈ ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లాకు చెందిన చైతన్య ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ఖాళీ సమయంలో రాపిడో నడుపుతుంటాడు. ఆదివారం దేవీ అనే మహిళను కల్వరి టెంపుల్ నుంచి మధురానగర్‌కు తీసుకొస్తున్నాడు. ఈ క్రమంలో మైత్రివనం సమీపంలో సంతోష్‌కుమార్ అనే వ్యక్తి వేగంగా వస్తూ తన ద్విచక్రవాహనంతో వెనుక నుంచి ఢీ కొట్టాడు. దీంతో రాపిడో నడుపుతున్న డ్రైవర్ చైతన్య, ప్రయాణికురాలు దేవి కిందపడటంతో వారికి గాయాలయ్యాయి. బాధితులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫోన్‌లాక్కుని పరారీ

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తి వద్ద ఫోన్ లాక్కుని పరారైన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కూకట్‌పల్లికి చెందిన సాయికృష్ణ డ్రైవర్‌గా డ్యూటీ చేస్తున్నాడు. ఆదివారం రాత్రి కారును మైత్రివనం వద్ద పార్కు చేసి కూకట్‌పల్లి వెళ్లేందుకు బస్సు కోసం నడుచుకుంటూ వెళుతున్నాడు. అంతలో వెనుకనుంచి గుర్తుతెలియని యువకుడు ద్విచక్రవాహనంపై వచ్చి సాయికృష్ణ చేతిలోని ఫోన్ లాక్కుని పారిపోయాడు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యభిచార గృహంపై దాడి: నిర్వాహకుల అరెస్టు

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** రహ్మత్‌నగర్‌లోని ఒక గృహంలో వ్యభిచారం నిర్వహిస్తుండగా పోలీసులు దాడిచేసి నిర్వాహకులతో పాటు మహిళను అదుపులోకి తీసుకున్నారు. మధురానగర్ పోలీసుల వివరాల ప్రకారం.. ఓ ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందడంతో ఆదివారం రాత్రి ఎస్సై అవినాష్ తన సిబ్బందితో వెళ్లి దాడిచేశాడు. అక్కడ నిర్వాహకుడు వంశీ అతడి భార్యతో పాటు విశాఖపట్నంకు చెందిన మరో మహిళ కూడా ఉంది. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అకారణంగా దాడిచేసి గాయపరిచిన వారిపై కేసు

**బంజారాహిల్స్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** రోడ్డు పక్కన ఆడుకుంటున్న ఒక వ్యక్తిపై ఇద్దరు అకారణంగా దాడిచేసి గాయపరిచిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బాలానగర్ గౌతమ్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఖదీర్ ఆదివారం రాత్రి బాలకృష్ణ ఇంటి ఎదురుగా రోడ్డుపై ఆడుకుంటున్నాడు. ఆ సమయంలో మద్యం తాగి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అతడిని అసభ్యపదజాలంతో తిడుతూ తంతూ దాడి చేశారు. దీంతో అతడి ముక్కు పగిలి తలవెనుక భాగం వాచిపోయింది. బాధితుడు ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. తనపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారుకు పూజ చేస్తుండగా ఫోన్, పర్సు మాయం

**బంజారాహిల్స్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** ఆలయం వద్ద కారుకు పూజ చేస్తుండగా కారు వెనుక సీటులో పెట్టిన ఫోన్, పర్సు మాయమైన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బోరబండకు చెందిన డి.దిల్లేశ్వరరావు కొత్తకారు కొన్నాడు. ఈ నెల 12 సాయంత్రం 5గంటలకు కృష్ణానగర్‌లోని పోచమ్మ దేవాలయం వద్ద భార్య సుగుణ, కూతురు లలితతో కలిసి కొత్తకారుకు పూజ చేయిస్తున్నారు. పూజ అయిపోయిన తరువాత చూస్తే కారు వెనుక సీట్లో పెట్టిన వన్‌ప్లస్ ఫోన్, రూ.15వేలు నగదు ఉన్న పర్సు కనిపించలేదు. దీంతో జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని వికలాంగుడు మృతి

**ఖైరతాబాద్, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి):** ఖైరతాబాద్ గణపతి సమీపంలోని శివాలయం ఫుట్‌పాత్‌పై ఓ గుర్తు తెలియని వికలాంగుడు మృతిచెంది ఉన్నాడు. ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ శ్రీరాములు వివరాల ప్రకారం.. ఓ వ్యక్తి శివాలయం ఫుట్‌పాత్‌పై అచేతనంగా పడిఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆచూకీ కోసం ఆరా తీసినా లభించకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తిగా మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. వయస్సు 65 సంవత్సరాలు ఉంటుందని, ఒంటిపై పసుపు రంగు చొక్కా, గ్రే రంగు నిక్కరు ధరించి ఉన్నాడని, సంబంధీకులు ఎవరైనా ఉంటే ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో గాని, తనను గాని సంప్రదించాలని ఏఎస్ఐ తెలిపారు.

## రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** కదులుతున్న రైలు నుంచి గుర్తుతెలియని వ్యక్తి జారిపడి మరణించిన సంఘటన లాలాగూడ రైల్వేస్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం... లాలాగూడ రైల్వేస్టేషన్-సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మార్గమధ్యలో ఆర్ఆర్‌సీ మైదానం సమీపంలో రైలు నుంచి ఓ ప్రయాణికుడు కాలు జారి కింద పడిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని చూడగా రైలు పట్టాల మధ్య పడి చనిపోయి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడు రైలు నుంచి జారి కింద పడి చనిపోయినట్లు ఆనవాళ్లు కనిపించాయని రైల్వే పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పాత కమీషన్లనే కొనసాగించాలి


తిరుమలగిరి ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎల్ఐసీ ఏజెంట్లు

**తిరుమలగిరి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** పాత పద్ధతిలోనే కమీషన్లను కొనసాగించాలంటూ సోమవారం ఎల్ఐసీ ఏజెంట్లు తిరుమలగిరి జీవిత బీమా కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో ఎల్ఐసీ మేనేజ్‌మెంట్ కొత్తగా తెచ్చిన కమీషన్ పద్ధతిని రద్దు చేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పాలసీదారులకు బోనస్ కమీషన్‌ని పెంచాలని డిమాండ్ చేశారు. పాలసీదారులకు ప్రీమియం రేట్లు తగ్గించాలని కోరారు. కొత్తగా ప్రవేశపెట్టబోతున్న క్లావ్‌బ్యాక్ కమీషన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కొత్త పాలసీ విధానంతో దేశం మొత్తంలో సుమారు 14 లక్షల మంది ఏజెంట్లకు అన్యాయం జరుగుతుందని దాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజనల్ జనరల్ సెక్రటరీ దొంతినేని సునీల్ కుమార్, ఉపాధ్యక్షుడు యాదాలయ్య, బ్రాంచ్ ప్రెసిడెంట్ పట్లోల్ల వెంకట్ రెడ్డి, సెక్రటరీ కాల్వ శ్రీనివాస్, కోశాధికారి ప్రకాష్ రావ్, డివిజన్ నాయకుడు చంద్రారెడ్డి, సత్యలక్ష్మి, సాంబయ్య, సరిత తదితరులు ఉన్నారు.

## వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం

**వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో యువకుడు, కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యమయ్యారు. ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు దర్యాప్తులో ఉన్నాయి.**

**అంబర్‌పేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** అంబర్‌పేట సీఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్అంబర్‌పేట డీడీ కాలనీలో నివాసం ఉండే కృష్ణమోహన్‌రావు కుమారుడు ప్రదీప్ (34) ఐఐటీలో చదివి ఇంటి వద్ద ఉంటున్నాడు. ఆయన గత కొన్ని రోజులుగా మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 7న కుటుంబసభ్యులు ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఎక్కడ వెతికినా ఆయన ఆచూకీ లభించకపోవడంతో సోదరుడు వినయ్‌ప్రతాప్ అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ మౌనిక కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### కాచిగూడలో వ్యక్తి..

**బర్కత్‌పుర, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** కాచిగూడ పోలీస్‌స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ కె.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం... చప్పల్ బజార్‌లో నివాసం ఉంటున్న ఓంప్రకాష్ (57) ఇంటి వద్దే ఉంటూ మద్యానికి బానిసయ్యాడు. ఈనెల 10న రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చాడు. 11వ తేదీన ఉదయం 6 గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయిన ఓంప్రకాష్ తిరిగి ఇంటికి రాలేదు. ఎక్కడ వెతికినా అతని ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు సోమవారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ప్రయాణికురాలిని కాపాడుతున్న ఆర్పీఎఫ్ పోలీసులు

## ప్రయాణికురాలిని కాపాడిన ఆర్పీఎఫ్ పోలీసులు

**సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** కదులుతున్న రైలు ఎక్కుతున్న ఓ మహిళా ప్రయాణికురాలు ప్రమాదవశాత్తు కింద పడిపోతుండగా ఆర్పీఎఫ్ పోలీసులు అప్రమత్తమై ప్రయాణికురాలి కాపాడారు. సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే సెక్యూరిటీ కమిషనర్ డెబస్మితి బెనర్జీ తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి నుంచి పూర్నా వైపు వెళ్తున్న పూర్నా ఎక్స్‌ప్రెస్ రైలు లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో ఆగింది. ఆ సమయంలో ఓ ప్రయాణికురాలిని ప్లాట్ ఫాంపైకి రాగానే ఈలోపు రైలు కదులుతోంది. రైలు ఎక్కాలన్న తపనతో కదులుతున్న రైలు ఎక్కుతుండగా కాలు జారీ కింద పడిపోతుండగా పక్కనే ఉన్న ఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్, విశ్వజిత్ కుమార్‌లు అప్రమత్తమై కింద పడిపోతున్న ప్రయాణికురాలిని బయటికి లాగి ప్రాణాలు కాపాడారు. ఈ విషయాన్ని గమనించి రైలు ఆపడంతో పాటు ఆమెను వేరే బోగిలో ఎక్కించి ఊరికి పంపించారు. ప్రయాణికురాలి వివరాలు తెలుసుకునే సమయం లేకపోయిందని ఆర్పీఎఫ్ పోలీసులు తెలిపారు. ఇద్దరు కానిస్టేబుళ్ల అప్రమత్తతతో ఓ ప్రయాణికురాలి ప్రాణాలు కాపాడామని ఆర్పీఎఫ్ పోలీసులు ఆనందం వ్యక్తం చేశారు.

## వృద్ధుడి అదృశ్యం

**మల్కాజిగిరి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మౌలాలి భరత్‌నగర్‌కు చెందిన గుండురోలు లక్ష్మి, యాదగిరి భార్యభర్తలు. లక్ష్మి మేడ్ సర్వెంట్‌గా పనిచేస్తుంది, ఈ నెల 9న ఆమె ఇళ్లల్లో పనిముగించుకుని వచ్చేసరికి తన భర్త యాదగిరి (60) కన్పించలేదు. చుట్టుపక్కల ఎంత వెతికినా ఆయన ఆచూకీ లభించకపోవడంతో సోమవారం మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పారిశుధ్య నిర్వహణపై శ్రద్ధ వహించాలి

- ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి
- జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్

**సికింద్రాబాద్, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి):** ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణపై మరింత శ్రద్ధ వహించాలని అధికారులను జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ ఆదేశించారు. వివిధ విభాగాల అధికారులతో సోమవారం సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సర్కిళ్ల పరిధిలో వ్యర్థాలను, మట్టికుప్పలను తొలగించాలని, ప్రజల రాకపోకలకు అడ్డంగా ఉన్న స్తంభాలను మార్చాలని, గుంతలను పూడ్చాలని, అన్ని విభాగాల అధికారులతో ఆయా సమస్యల పరిష్కారానికి సంయుక్త తనిఖీలు నిర్వహించాలని అన్నారు. సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, సూపరింటెండెంట్ ఇంజినీర్ పి.అనిల్‌రాజ్, సిటీ ప్లానర్ రఘునందన్, ఈఈ (ప్రాజెక్ట్) రోహిణి, ఆయా సర్కిళ్ల ఉపకమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ రవికిరణ్

## తలసానికి దసరా శుభాకాంక్షలు

**మారేడుపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. సోమవారం వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయంలో పలువురు నాయకులు, అభిమానులు ఆయనను కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ డివిజన్‌ల అధ్యక్షులు కొలన్ బాల్‌రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, కుమార్ యాదవ్, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.


ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న నియోజకవర్గ ప్రజలు


రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నగర నాయకులు మహమ్మద్ మోసిన్ ఖురేషి, దూడల రవిగౌడ్, ఎర్ర కృష్ణకుమార్ - (ఎర్రగడ్డ, ఆంధ్రజ్యోతి)


తిరుమలగిరి ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎల్ఐసీ ఏజెంట్లు

## పాత కమీషన్లే కొనసాగించాలి

**తిరుమలగిరి అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** పాత పద్ధతిలో కమీషన్లు కొనసాగించాలంటూ సోమవారం ఎల్ఐసీ ఏజెంట్లు తిరుమలగిరి జీవిత బీమా కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో ఎల్ఐసీ మేనేజ్‌మెంట్ కొత్తగా తెచ్చిన కమిషన్ పద్ధతిని రద్దు చేయాలని కోరుత నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పాలసీదారులకు బోనస్ కమీషన్‌ని పెంచాలని డిమాండ్ చేశారు. పాలసీదారులకు ప్రీమియం రేట్లు తగ్గించాలని కోరారు. కొత్తగా ప్రవేశపెట్టబోతున్న క్లాప్‌బ్యాక్ కమీషన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కొత్త పాలసీ విధానంతో దేశం మొత్తంలో సుమారు 14 లక్షల మంది ఏజెంట్లకు అన్యాయం జరుగుతుందని దాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు.

కార్యక్రమంలో డివిజనల్ జెనరల్ సెక్రటరీ దొంతినేని సునీల్ కుమార్, ఉపాధ్యక్షుడు యాదాలయ్య, బ్రాంచ్ ప్రెసిడెంట్ పట్లోల్ల వెంకట్ రెడ్డి, సెక్రటరీ కాల్వ శ్రీనివాస్, కోశాధికారి ప్రకాష్ రావ్, డివిజన్ నాయకుడు చంద్రారెడ్డి, సత్యలక్ష్మి, సాంబయ్య, దుర్గాప్రసాద్, రామరాజు, సరిత తదితరులు ఉన్నారు.


శ్రద్ధాంజలి ఘటిస్తున్న బీజేపీ యువ నాయకుడు మర్రి పురూరవరెడ్డి

## బీజేపీ నాయకుడికి పురూరవరెడ్డి పరామర్శ

**పద్మారావునగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** పద్మారావునగర్ బలరామ్ కాంపౌండ్‌లో నివాసం ఉండే బన్సీలాల్‌పేట్ బీజేపీ డివిజన్ నాయకులు విజయ్ కుమార్ తనయుడు డెనిసన్(25)కు సోమవారం తెల్లవారు జామున గుండె పోటు వచ్చింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బీజేపీ యువ నాయకుడు మర్రి పురూరవరెడ్డి వారి నివాసానికి వెళ్లి డెనిసన్ మృత దేహంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించాడు. పరామర్శించిన వారిలో గుంటి సత్యనారాయణ, వికాస్, నరేష్ తదితరులు ఉన్నారు.


ప్రయాణికురాలిని కాపాడుతున్న ఆర్పీఎఫ్ పోలీసులు

## ప్రయాణికురాలిని కాపాడిన ఆర్పీఎఫ్ పోలీసులు

**సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** కదులుతున్న రైలు ఎక్కుతున్న ఓ మహిళా ప్రయాణికురాలు ప్రమాదవశాత్తు కింద పడిపోతుండగా ఆర్పీఎఫ్ పోలీసులు అప్రమత్తమై ప్రయాణికురాలిని కాపాడారు. సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే సెక్యూరిటీ కమిషనర్ డెబస్మితి బెనర్జీ తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి నుంచి పూర్ణా వైపు వెళ్తున్న పూర్ణా ఎక్స్‌ప్రెస్ రైలు లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో ఆగింది. ఆ సమయంలో ఓ ప్రయాణికురాలు ప్లాట్ ఫాంపైకి రాగానే ఈలోపు రైలు కదులుతుంది. రైలు ఎక్కాలన్న తపనతో కదులుతున్న రైలు ఎక్కుతుండగా కాలు జారీ కింద పడిపోతుండగా పక్కనే ఉన్న ఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్, విశ్వజిత్ కుమార్‌లు అప్రపత్తమైన కింద పడిపోతున్న ప్రయాణికురాలిని బయటికి లాగి ప్రాణాలు కాపాడారు. ఈ విషయాన్ని గమనించిన రైలు ఆపడంతో పాటు ఆమెను వేరే బోగిలో ఎక్కించి ఊరికి పంపించారు. ప్రయాణికురాలి వివరాలు తెలుసుకునే సమయం లేకపోయిందని ఆర్పీఎఫ్ పోలీసులు తెలిపారు. ఇద్దరు కానిస్టేబుళ్ల అప్రమత్తంతో ఓ ప్రయాణికురాలి ప్రాణాలు కాపాడమని ఆనందం వ్యక్తం చేశారు.

## రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** కదులుతున్న రైలు నుంచి గుర్తుతెలియని వ్యక్తి జారిపడి మరణించిన సంఘటన లాలాగూడ రైల్వేస్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం... లాలాగూడ రైల్వేస్టేషన్-సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మార్గమధ్యలో ఆర్‌ఆర్‌సీ మైదానం సమీపంలో రైలు నుంచి ఓ ప్రయాణికుడు కాలు జారి కింద పడిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని చూడగా రైలు పట్టాల మధ్య పడి చనిపోయి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడు రైలు నుంచి జారి కింద పడి చనిపోయినట్లు ఆనవాళ్లు కనిపించాయని రైల్వే పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుదాఘాతానికి గురై ఎలక్ట్రీషియన్ మృతి

**కుషాయిగూడ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** విద్యుత్ ఘాతానికి గురై ఓ ఎలక్ట్రీషియన్ మృతిచెందిన సంఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చర్లపల్లి మేడ్చల్ ఘన్‌పూర్ ప్రాంతానికి చెందిన శివనాయక్(23) ప్రైవేటు ఎలక్ట్రీషియన్. ఉప్పల్‌లో నివాసం ఉంటున్న శివనాయక్ సోమవారం ఉదయం చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేజ్-2లోని బయో పల్స్‌లో పని కోసం వచ్చాడు. గోడకు డ్రిల్ చేస్తుండగా, విద్యుత్ వైర్లు కోసుకుపోయి కరెంట్‌షాక్ తగిలింది. కింద పడిపోయిన అతన్ని పరిశ్రమ యాజమాన్యం వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని చర్లపల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## గుర్తు తెలియని దివ్యాంగుడి మృతి

**ఖైరతాబాద్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** ఖైరతాబాద్ గణపతి సమీపంలోని శివాలయం ఫుట్‌పాత్‌పై ఓ గుర్తు తెలియని దివ్యాంగుడు మృతి చెంది ఉన్నాడు. ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ శ్రీరాములు వివరాల ప్రకారం.. ఓ వ్యక్తి శివాలయం ఫుట్‌పాత్‌పై అచేతనంగా పడిఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆచూకీ కోసం ఆరా తీసినా లభించకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తిగా మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. వయస్సు 65 సంవత్సరాలు ఉంటుందని, సంబంధీకులు ఎవరైనా ఉంటే ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో గాని, తనను గాని సంప్రదించాలని ఏఎస్ఐ తెలిపారు.

## వృద్ధుడి అదృశ్యం

**మల్కాజిగిరి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మౌలాలి భరత్‌నగర్‌కు చెందిన గుండురోలు లక్ష్మి, యాదగిరి భార్యభర్తలు. లక్ష్మి మేడ్ సర్వెంట్‌గా పనిచేస్తుంది, ఈ నెల 9న ఆమె ఇళ్లల్లో పనిముగించుకుని వచ్చేసరికి తన భర్త యాదగిరి (60) కన్పించలేదు. చుట్టుపక్కల ఎంత వెతికినా ఆయన ఆచూకీ లభించకపోవడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## వ్యభిచార గృహంపై దాడి

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** రహ్మత్‌నగర్‌లోని ఓ వ్యభిచార గృహంపై పోలీసులు దాడిచేశారు. మధురానగర్ పోలీసుల వివరాల ప్రకారం.. ఓ ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఆదివారం రాత్రి ఎస్సై అవినాష్ తన సిబ్బందితో వెళ్లి దాడి చేశాడు. నిర్వాహకుడు వంశీ అతడి భార్య, విశాఖపట్నంకు చెందిన మరో మహిళ కూడా ఉంది. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వీధి దీపాలకు మరమ్మతులు

**అడ్డగుట్ట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** ఆంధ్రజ్యోతిలో సోమవారం ప్రచురించిన "రాత్రయితే అంధకారమే" అనే వార్తకు స్పందించిన మారేడుపల్లి విద్యుత్ అధికారులు సోమవారం ఉదయం 12 గంటలకు అడ్డగుట్ట పలు ప్రాంతాలకు చేరుకుని అడ్డగుట్ట చౌరస్తా ప్రధాన రోడ్డు మార్గంలో మొరాయించిన వీధి దీపాలను తొలగించి మరమ్మతులు చేసి కొత్త దీపాలు అమర్చారు. దీంతో అడ్డగుట్ట ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


వీధి దీపాలకు అమర్చిన బల్బులు

# నిధులున్నా పనులు చేయరా?

- ఈఎస్ఐ శ్మశానవాటికలో సౌకర్యాల లేమి
- ప్రతిపాదనలకే పరిమితమైన మోడ్రన్ వైకుంఠధామం
- అధికారుల వైఫల్యంతో ముందుకు సాగని పనులు

**సనత్‌నగర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి):** ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన ఈఎస్ఐ శ్మశాన వాటిక అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. నిధులు అందుబాటులో ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. విద్యుత్ దహన వాటిక నిరుపయోగంగా మారింది. మోడ్రన్ వైకుంఠధామం కాగితాలకే పరిమితమైంది.


మోడ్రన్ వైకుంఠధామం నమూనా

### రూ.2 కోట్లు మంజూరైనా..

కరోనా తర్వాత ఈఎస్ఐ సత్యహరిశ్చంద్ర శ్మశాన వాటికను మోడ్రన్ వైకుంఠధామంగా మార్చేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. ఎలక్ట్రిక్ దహన వాటికలు, అంత్యక్రియలకు హాజరయ్యే వారికి అవసరమైన సదుపాయాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకు అవసరమైన నమూనాను జీహెచ్ఎంసీ రూపొందించింది. స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెంటనే పనులను ప్రారంభించాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ పూర్తిచేసేందుకు రూ.5 కోట్ల నిధులు అవసరమని అంచనా వేసిన అధికారులు ఏడాదిన్నర లోపు పనులు పూర్తవుతాయని వెల్లడించారు. అయితే అప్పట్లోనే రూ.2 కోట్ల నిధులు సైతం మంజూరైనా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు.

### కరోనా సమయంలో ప్రాచుర్యంలోకి..

ఏడున్నర ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈఎస్ఐసీ శ్మశాన వాటికలో సమస్యలు చాలానే ఉన్నాయి. ఎన్నో ఏళ్ల క్రితం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన దహన వాటికలు తప్ప తర్వాతి కాలంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు. కొవిడ్ సమయంలో వివిధ ఆస్పత్రుల నుంచి మృతదేహాలను తీసుకువచ్చి దహనం చేయడంతో ఈ శ్మశానవాటిక పేరు ప్రాచుర్యంలోకి వచ్చింది. అప్పట్లో స్థలాభావంతో దహనవాటికల్లో కాకుండా కిందకూడా దహనాలు చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీంతో ఎమ్మెల్యే తలసాని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కానీ ఎలాంటి పనులూ చేయలేదు. ఇక్కడ సౌకర్యాలు సరిగా లేకపోవడంతో కొందరు జూబ్లీహిల్స్, పంజాగుట్ట శ్మశాన వాటికలకు వెళ్తున్నారు.


నిరుపయోగంగా మారిన విద్యుత్ దహన వాటిక

### నిరుపయోగంగా..

కాలుష్యరహితంగా దహన సంస్కారాలను నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఈఎస్ఐ శ్మశాన వాటికలో విద్యుత్ దహన వాటికను ఏర్పాటు చేశారు. 2012లో నిర్మించిన ఈ దహన వాటికలో అనాధ మృతదేహాలను, ఛాతీ, మానసిక చికిత్సాలయంలోని మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించేవారు. కానీ ప్రస్తుతం నిర్వహణలోపంతో ఇది నిరుపయోగంగా మారింది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఇక్కడ అభివృద్ధి పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

## అకారణంగా దాడిచేసిన వారిపై కేసు

**బంజారాహిల్స్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** రోడ్డు పక్కన ఆడుకుంటు న్న ఒక వ్యక్తిపై అకారణంగా దాడిచేసి గాయపరిచిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బాలానగర్ గౌతమ్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఖదీర్ ఆదివారం రాత్రి బాలకృష్ణ ఇంటి ఎదురుగా రోడ్డుపై ఆడుకుంటున్నాడు. ఆ సమయంలో మద్యం తాగి ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అతడిని అసభ్య పదజాలంతో తిడుతూ కాలుతో తన్నుతూ దాడి చేశారు. దీంతో అతడి ముక్కు పగిలి తలవెనుక భాగం వాచిపోయింది. బాధితుడు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫోన్ లాక్కుని పరార్

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తి వద్ద ఫోన్ లాక్కుని పరారైన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కూకట్‌పల్లికి చెందిన సాయికృష్ణ డ్రైవర్‌గా డ్యూటీ చేస్తున్నాడు. ఆదివారం రాత్రి కారును మైత్రివనం వద్ద పార్కు చేసి కూకట్‌పల్లి వెళ్లేందుకు బస్సు కోసం నడుచుకుంటూ వెళుతున్నాడు. వెనుకనుంచి గుర్తు తెలియని యువకుడు ద్విచక్ర వాహనంపై వచ్చి సాయికృష్ణ చేతిలోని ఫోన్ లాక్కుని పారిపోయాడు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పారిశుధ్య నిర్వహణపై శ్రద్ధ వహించాలి

- ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి
- జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్

**సికింద్రాబాద్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణపై మరింత శ్రద్ధ వహించాలని అధికారులను జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ ఆదేశించారు. వివిధ విభాగాల అధికారులతో సోమవారం సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సర్కిళ్ల పరిధిలో వ్యర్థాలను, మట్టికుప్పలను తొలగించాలని, ప్రజల రాకపోకలకు అడ్డంగా ఉన్న స్తంబాలను మార్చాలని, గుంతలను పూడ్చాలని, అన్ని విభాగాల అధికారులతో ఆయా సమస్యల పరిష్కారానికి సంయుక్త తనిఖీలు నిర్వహించాలని అన్నారు. సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, సూపరింటెండెంట్ ఇంజినీర్ పి.అనిల్‌రాజ్, సిటీ ప్లానర్ రఘునందన్, ఈఈ (ప్రాజెక్ట్స్) రోహిణి, ఆయా సర్కిళ్ల ఉపకమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ రవికిరణ్

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**యూసుఫ్‌గూడ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** రాపిడో బైక్ ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు బైక్‌పై ప్రయాణిస్తున్న మహిళకు గాయాలయ్యాయి. ఈ ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లాకు చెందిన చైతన్య ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ఖాళీ సమయంలో రాపిడో నడుపుతుంటాడు. ఆదివారం దేవీ అనే మహిళను కల్వరి టెంపుల్ నుంచి మధురానగర్‌కు తీసుకొస్తున్నాడు. ఈ క్రమంలో మైత్రివనం సమీపంలో సంతోష్‌కుమార్ అనే వ్యక్తి వేగంగా వస్తూ తన ద్విచక్ర వాహనంతో వెనుక నుంచి ఢీ కొట్టాడు. దీంతో రాపిడో నడుపుతున్న డ్రైవర్ చైతన్య, ప్రయాణికురాలు దేవి కిందపడటంతో వారికి గాయాలయ్యాయి. బాధితులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారుకు పూజ చేస్తుండగా ఫోన్, పర్సు మాయం

**బంజారాహిల్స్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** ఆలయం వద్ద కారుకు పూజ చేస్తుండగా కారు వెనుక సీటులో పెట్టిన ఫోన్, పర్సు మాయమైన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. బోరబండకు చెందిన డి.ధిల్లేశ్వర రావు కొత్తకారు కొన్నాడు. ఈ నెల 12 సాయంత్రం 5 గంటలకు కృష్ణానగర్‌లోని పోచమ్మ దేవాలయం వద్ద భార్య సుగుణ, కూతురు లలితతో కలిసి కొత్తకారుకు పూజ చేయిస్తున్నారు. పూజ అయిపోయిన తరువాత చూస్తే కారు వెనుక సీట్లో పెట్టిన వన్‌ప్లస్ ఫోన్, రూ.15 వేల నగదు ఉన్న పర్సు కనిపించలేదు. దీంతో జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం

**వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో యువకుడు, కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యమయ్యారు. ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు దర్యాప్తులో ఉన్నాయి.**

**అంబర్‌పేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** అంబర్‌పేట సీఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్‌అంబర్‌పేట డీడీ కాలనీలో నివాసం ఉండే కృష్ణమోహన్‌రావు కుమారుడు ప్రదీప్ (34) ఐటీఐలో చదివి ఇంటి వద్ద ఉంటున్నాడు. ఆయన గత కొన్ని రోజులుగా మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 7న కుటుంబసభ్యులు ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఎక్కడ వెతికినా ఆయన ఆచూకీ లభించకపోవడంతో సోదరుడు వినయ్‌ప్రతాప్ అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ మౌనిక కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### కాచిగూడలో వ్యక్తి..

**బర్కత్‌పుర, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** కాచిగూడ పోలీస్‌స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ కె.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం... చప్పల్‌బజార్‌లో నివాసం ఉంటున్న ఓంప్రకాష్ (57) ఇంటి వద్దే ఉంటూ మద్యానికి బానిసయ్యాడు. ఈనెల 10న రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చాడు. 11వ తేదీన ఉదయం 6 గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయిన ఓంప్రకాష్ తిరిగి ఇంటికి రాలేదు. ఎక్కడ వెతికినా అతని ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు సోమవారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.


కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ యువ నాయకురాలు మేకల కీర్తిహర్షకిరణ్ తదితరులు
-బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి


ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న నియోజకవర్గ ప్రజలు

## తలసానికి దసరా శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు

**మారేడుపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. సోమవారం వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయంలో పలువురు నాయకులు, అభిమానులు ఆయనను కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ డివిజన్‌ల అధ్యక్షులు కొలన్ బాల్‌రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, శేఖర్, కుమార్ యాదవ్, గజ్జెల శ్రీనివాస్, రాజేందర్, వినోద్, శివ, లంక రాజు, నసీం బాను, విజయలక్ష్మి ఉన్నారు.


కళ్లను పరీక్షిస్తున్న కంటి వైద్యనిపుణులతో నిర్వాహకులు

## ఉచిత కంటి వైద్య శిబిరం

**పద్మారావునగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** దృష్టి లోపాలు లేకుండా జగ్రత్తలు తీసుకోవాలని లయన్స్ క్లబ్ ప్రతినిధులు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ సెలబ్రిటీస్ డిస్ట్రిక్ 320బి, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సాధురామ్ కంటి ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని గొల్లకొమురయ్య కాలనీలోని కమ్యూనిటీ హాలులో సోమవారం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన పక్షంలో పేదవారికి శస్త్రచికిత్సలను ఉచితంగా చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో ఆరోగ్య, కంటి శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ గవర్నర్ రాజేంద్రప్రసాద్, క్లబ్ అధ్యక్షుడు సతీష్‌కుమార్ బిరాదర్, జోన్ చైర్ పర్సన్ గజానన్‌యాదవ్, సర్దార్ ఇంద్రజిత్ సింగ్, సభ్యులు రమేశ్ మల్లారి, శ్రీనివాస్ సాలికే, డాక్టర్ వినయ్‌కుమార్, కేశవ్ గోయల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగమైన తెలంగాణను గాడిలో పెడుతున్న సీఎం: రవీంద్రా నాయక్

**పంజాగుట్ట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** గత ప్రభుత్వం హయాంలో ఆగమైన తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి గాడిలో పెడుతున్నారని మాజీమంత్రి రవీంద్రా నాయక్ సోమవారం అన్నారు. గతంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న జి.కిషన్ రెడ్డి గత ప్రభుత్వంలో నగరంలో ఫోన్ ట్యాపింగ్ జరిగినా ఎందుకు స్పందించలేదని రవీంద్రా నాయక్ ప్రశ్నించారు. ఈ విషయంలో నిఘా సంస్థలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఇటీవల వచ్చిన వరదలకు రెండు వేల కోట్లు నష్టం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని సాయం అడిగితే కేవలం నాలుగు వందల చిల్లర కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని ఆరోపించారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక నిధులిస్తారనే ఆశతో పార్లమెంట్ ఎన్నికల్లో ఎనిమిది ఎంపీ సీట్లిస్తే మొండిచేయి చూపించిందని అన్నారు. బీజేపీ ఎంపీలందరూ ప్రధానిని కలిసి గత ప్రభుత్వం హయాంలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమై దివాలా తీసిన విషయం, కుంభకోణాల విషయంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అడగాలని రవీంద్రా నాయక్ ప్రశ్నించారు.

# శునకాల స్వైర విహారం

- కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేస్తున్నా తగ్గని సంతతి
- కుక్కల దాడుల వల్ల భయపడుతున్న ప్రజలు


అల్వాల్ వీధుల్లో సంచరిస్తున్న కుక్కలు

**అల్వాల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి):** బల్దియాతో పాటు బ్లూక్రాస్ సంస్థ వీధి కుక్కల సంతాన నిరోధక శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నా వాటి సంఖ్య ఏమాత్రం తగ్గడం లేదు. వాస్తవానికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు సరిగ్గా చేస్తే వాటి సంఖ్య పెరిగే అవకాశం ఉండదు. కానీ వీధి కుక్కలు ఎక్కడపడితే అక్కడ తిష్టవేస్తూ స్వైర విహారం చేస్తున్నాయి. దీనిని బట్టి శస్త్ర చికిత్సలు ఏ మేరకు సత్ఫలితాలు ఇస్తున్నాయో అవగతమవుతుంది. కూకట్‌పల్లి జోన్ పరిధిలో సర్కిళ్లవారిగా వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఐదు సంవత్సరాల కిందట గాజులరామారం మహాదేవపురంలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి జోన్ పరిధిలోకి వచ్చే ఐదు సర్కిళ్లలో 50 వేలకు పైగా వీధి కుక్కలకు శస్త్రచికిత్సలు చేసినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇందులో ఒక్కో కుక్కకు రూ. 300 చొప్పున సుమారు రూ. 1.5 కోట్లు మేర నిధులు వెచ్చించినట్లు తెలుస్తోంది. ప్రణాళికబద్ధంగా వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు జరపకపోవడంతోనే వాటి సంతతి పెరగడానికి కారణమని అల్వాల్ ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం శునకాలు యథేచ్ఛగా దాడి చేస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురువుతున్నారు.

### అల్వాల్ సర్కిల్ పరిధిలో..

కూకట్‌పల్లి జోన్ అల్వాల్ సర్కిల్ పరిధిలో 2020-21లో 3వేల కుక్కలకు, 2021-22లో 3,222, 2022-23లో 2,250, 2023-24లో ఇప్పటి వరకు 2,500 వరకు వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలను నిర్వహించారు.

### ప్రజల సహకారం అవసరం



వీధికుక్కల శస్త్రచికిత్సలను సక్రమంగానే నిర్వహిస్తున్నాం. జీహెచ్ఎంసీ శివార్లల్లోని పురపాలక సంఘాల పరిధిలో వీటి నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే అవి శివారు కాలనీల్లో, బస్తీల్లో సంచరిస్తున్నాయి. వీటి నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అవసరం. చాలామంది తమ ఇళ్లల్లో వెలువడే వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ చెత్త కుప్పలలో, చెత్త కుండీలలో వేస్తున్నారు. దీంతో అందులో లభ్యమయ్యే ఆహార పదార్థాల కోసం వీధికుక్కలు అక్కడ సంచరిస్తున్నాయి. వీధి కుక్కలకు యాంటీ రేబీస్‌తో పాటు పిల్లలు పుట్టకుండా స్టెరిలైజేషన్ వ్యాక్సిన్‌లు అందిస్తున్నాం. సమస్య అధికంగా ఉన్న ప్రాంతాల్లో తగిన చర్యలను చేపడుతున్నాం.

- డాక్టర్ నాగర్జున, వెటర్నరీ అధికారి